మరిన్ని పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తాం

అన్నోజిగూడలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్,డిసెంబర్1: మున్సిపాలిటీ ప్రజలకు ఉపయోగపడేలా పబ్లిక్ టాయిల్‌లెట్స్‌లను తీర్చిదిద్దుతామని పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపాలిటీలో పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మున్సిపాలిటీలో మరిన్ని ప్రాంతాలను గుర్తించి పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఇందుకోసం మున్సిపాలిటీలో ప్రత్యేకంగా నిర్ణయాలు తీసుకొని చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.మున్సిపాలిటీ సిబ్బందిపాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్‌కు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

జవహర్‌నగర్, డిసెంటర్ 1: ములుగు ఎన్‌కౌంటర్‌కు ప్రభుత్వమే పూర్తి నైతిక బాధ్యత వహించాలని, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, మావోయిస్టులను ఎన్‌కౌంటర్ పేరుతో దుర్మార్గంగా హత్య చేస్తుండటం అప్రజాస్వామిక చర్య అని ఇప్టు(శ్రామిక స్పందన) జాతీయ, రాష్ట్ర కార్యదర్శులు షేక్ షావలి, కర్నాటి మల్లేష్ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా షేక్ షావలి మాట్లాడుతూ ములుగు ఎన్‌కౌంటర్‌పై ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పోలీసు కిష్టయ్యకు ఘన నివాళి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 1: తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీసు కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పోలీ సు కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి ఘనం గా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ జం గయ్య యాదవ్, మాజీ సర్పంచ్ యాదగిరి యాద వ్, మాజీ ఎంపీటీసీ కుమా ర్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కిష్టయ్య ముదిరాజ్, నాయకులు ముత్యాలు యాదవ్, రాధా కృష్ణ ముదిరాజ్, వెంకటేశ్ ముదిరాజ్, వెంకట నారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో పోలీసు కిష్టయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

కీసరగుట్టలోని శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

కీసరగుట్టలో కార్తీకదీపాలను వెలిగిస్తున్న భక్తులు

కార్తీక మాసం పూజలు ముగింపు

కీసరగుట్టలో స్వామివారికి అన్నాభిషేకం

స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచిఉన్న భక్తులు

- భక్తులతో కిటకిటలాడిన కీసరగుట్ట
- స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం
- అన్నాభిషేకంతో పూజలు పరిసమాప్తం

ఉప్పల్‌లోని శ్రీ శవశంకర మహామ్మాయి ఆలయం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు తదితరులు

కీసర, డిసెంబర్ 1 : కార్తీకమాసం ఆదివారం చివరి రోజు కావడం కీసరగుట్ట భక్తులతో సందడిగా మారింది. తెల్లవారు జాము నుంచే గర్భాలయంలో మూల విరాట్‌స్వామివారికి తేనె, ఆవుపాలు, పంచామృతంతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. క్యూలైన్లలో స్వామి దర్శనం కోసం భక్తులు వేచి వున్నారు. శివనామస్మరణతో కీసరగుట్ట మారుమోగింది. ఆలయ చైర్మన్ స్వామివారికి అన్నాభిషేకాన్ని నిర్వహించారు. కీసరగుట్టలోని రాజగోపురం ముందున్న శివలింగాలకు భక్తులు తేనె, ఆవుపాలు, నెయ్యిలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు కార్తీకదీపాలను వెలిగించారు.

కీసరగుట్ట ఆలయంలో కూచిపూడి నృత్యం

కీసరగుట్టలో కార్తీకమాసం చివరి రోజు కావడంతో రమాదేవి మువ్వ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

ఉప్పల్ శవశంకర మహామ్మాయి ఆలయంలో

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ శ్రీ శవశంకర మహామ్మాయి ఆలయంలో ఆదివారం కుంకుమార్చన, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం అమావస్య సందర్భంగా మహామ్మాయి దేవికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బలవంతచారి, భిక్షపతి, రాజుగోపాలచారి, శ్రీను, గోపి, బ్రహ్మచారి, పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీధర్, రాజు, మల్లేశ్‌చారి, శ్రీనివాస్‌శర్మ, ధర్మారెడ్డి, హసుమంత్‌రెడ్డి, లక్ష్మణ్, యాదగిరి, నటరాజు, దిలీప్, జగన్నాథ్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, నాగరాజు, రాంచందర్, శ్రీనివాస్‌రావు, రాజేందర్‌గౌడ్, సంతోష్, సాయి, శివ, ఉపేందర్, దశరథ్‌గౌడ్, శ్రీకాంత్‌చారి, నర్సింగ్‌రావు, మల్లేశ్, రవి, జంగయ్య, చిరంజీవి, కార్తీక్, దాస్, మహేందర్, కృష్ణ, నర్సింహచారి, బాల్‌రాజు, కృష్ణ, మోహన్‌రెడ్డి, రమేశ్, ప్రశాంత్‌కుమార్, పవన్‌కుమార్, వెంకటేశ్, భవాని, శంకర్, సాయిరాం, గౌతంచారి, సంతోష్‌కుమార్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను విస్తరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం



క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, డిసెంబర్ 1: రోడ్లను విస్తరించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో నార్త్ అల్వాల్ సొసైటీ 20కాలనీల నాయకులు రోడ్లను విస్తరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ఇందిరాగాంధీ విగ్రహం చౌరస్తాను అభివృద్ధి చేస్తామని అన్నారు. మంగపురం రోడ్డును విస్తరించి మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.

అల్వాల్ హిల్స్ నుంచి సిటిజన్ కాలనీ వరకు బాక్స్ డ్రైన్‌ను నిర్మిస్తామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని, ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని అన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కీసరగుట్టలోని గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పెట్టిన అల్పాహారం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ జ్యోత్స్న

కీసర /మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 1: ప్రభుత్వ హాస్టల్స్,గురుకులంలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ జ్యోత్స్న సూచించారు.

ఆదివారం కీసరగుట్ట గురుకుల పాఠశాల, జ్యోతిరావు పూలే పాఠశాల కీసర, మైనార్టీ గురుకుల పాఠశాల కుషాయిగూడ, సూరారంలోని బీసీ, ఎస్సీ హాస్టల్స్‌ను జోత్స్న పరిలించి, విద్యానాణ్యత, హాస్టల్స్‌లో పరిశుభ్రత, భోజన వసతి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయకుమారి, ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్‌కుమార్, జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

మేడ్చల్, డిసెంబర్ 1: విద్యార్థి అదృశ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని గౌడవల్లి గ్రామానికి చెందిన గణపతి ఆనందరావు కుమారుడు బాబాజీ గణపతి(16) మేడ్చల్ పట్టణంలోని ఆక్స్‌ఫార్డ్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. గతనెల 26న ఉదయం పాఠశాలకు వెళ్తున్న అని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. కానీ సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతడి కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆదివారం పోలీస్ స్టేషన్‌లో బాబాజీ తండ్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాబాజీ గణపతి(పైల్)

కారు,బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 1: బైక్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన ఘటన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది.

ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణంలోని బైపాస్‌రోడ్డులోని అండర్ పాస్ రోడ్డులో బైక్‌పై వెంకిర్యాలకు చెందిన తంబాలీ నవీన్ కుమార్(25) అతని మిత్రుడు మెరుగు సాయి చరణ్(19) ఘట్‌కేసర్ వైపు వెళ్తున్నారు. ఘట్‌కేసర్ నుంచి అతి వేగంగాతో వచ్చిన కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులకు తీవ్ర రక్త గాయాలు కాగా నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

ప్రమాదానికి కారణమైన ఘట్‌కేసర్ పోలీస్‌కానిస్టేబుల్ ఆర్.రాజేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం

విద్యార్థులు చేస్తున్న నృత్యాలు

కీసర, డిసెంబర్ 1: మండల పరిధిలోని రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బ్రిగ్రేడియర్ ఎస్.కె. ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ కె. మురళీముకుంద్, సెక్రటరీ కె. దినకర్‌బాబు, డైరెక్టర్ ఎం.వరలక్ష్మి, ప్రిన్సిపాల్ బి. పద్మజరావు, సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీ ఆత్మహత్య

జవహర్‌నగర్, డిసెంబర్ 1: ఆర్థిక ఇబ్బందులతో తాపీమేస్త్రీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి శివాజీనగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం..జవహర్‌నగర్ కార్పొరేషన్ శివాజీనగర్‌లో గుంజి వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులతో కలిసి స్థానికంగా మేస్త్రీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వెంకటేశ్వర్లు(58)కు ఇద్దరు కుమారులు, కుమార్తెలు. వారికి వివాహం చేశాడు. గత ఏడాది భార్య మరణించడంతో కుమార్తె తిరుపతమ్మ, అల్లుడుతో కలిసి వెంకటేశ్వర్లు కలిసి ఉంటున్నాడు. తాగుడుకు అలవాటు పడటంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈనెల 1న ఉదయం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటానని కుమార్తె తిరుపతమ్మకు తండ్రి చెప్పాడు.వెంకటేశ్వర్లు ఎంతకు బయటకు రాకపోవడంతో కుమార్తె కిటికిలోంచి చూడగా ఫ్యాను ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే ఆమె తండ్రిని దవాఖానకు తరలించింది. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ సిటిజన్స్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు

కాప్రా, డిసెంబర్ 1: తెలంగాణ సిటిజన్స్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రహదారులు, ఆటంకాలు–ప్రత్యామ్నాయాలు అంశంపై కమలానగర్‌లోని రౌండ్‌బిల్డింగ్‌లో సదస్సు జరిగింది. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సహకారంతో జరిగిన ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ రహదారులపై వివిధ మత చిహ్నాలు రోడ్డుకు అడ్డంగా ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని సుప్రీం కోర్టు డైరెక్షన్స్ ప్రకారం అక్కడనుంచి తరలించాలని, మతాలతో సంబంధం లేకుండా నిర్వాహకులను పాలకులు ఒప్పించి తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తిగ్రూప్ బాధ్యులు యాదగిరిరావు, వై.సౌమ్య, శ్రీమన్నారాయణ, రవి, ప్రశాంత్, ప్రసాద్, రచయిత జ్యోతి, విజ్ఞానదర్శిని రమేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న వక్త

బ్రిడ్జి నిర్మించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

ఘట్‌కేసర్‌లో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని చేపట్టిన దీక్షకకు సంఘీభావం తెలిపిన మాట్లాడుతున్న బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్

- ప్రభుత్వ తీరుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష ప్రారంభం
- సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 1: ప్రభుత్వం దిగొచ్చి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో ఘట్‌కేసర్ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించిన రిలే నిరాహార దీక్షను ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో రైల్వేబ్రిడ్జి నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సొంత నిధులు ఖర్చుపెట్టి కాంట్రాక్టర్‌తో పనులు చేయించినట్లు పేర్కొన్నారు. మరో 4 పిల్లర్లు స్లాబ్ వేయాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వ బిల్లులు మంజూరు చేయకపోవటంతో పనులు నిలిచిపోయినట్లు చెప్పారు. దీంతో ఘట్‌కేసర్ పట్టణ ప్రజలంతా కలిసి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌ల ద్వారా ప్రభుత్వానికి విన్నవించినా కనీసం స్పందన లేదని విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోవటం కారణంగా పట్టణ ప్రజలతో పాటు మండల వ్యాప్త గ్రామాలు, జంట నగరాలు, ఇతర జిల్లాల నుంచి వచ్చి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ప్రయాణికులు బస్సు సౌకర్యం లేకపోవటంతో కిలో మీటర్‌కు పైగా నడిచి వెళ్లాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించినా కనీస స్పందన లేకపోవటంతో రిలే నిరహార దిక్షను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ దీక్షలు బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యే వరకు కొనసాగిస్తామన్నారు. మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతు ప్రజల సమస్యలు పరిష్కరించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు.ఈ రోజు రిలే నిరాహార దీక్షా శిబిరంలో జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, నాయకులు ఎండీ సిరాజ్, కమలాకర్, కిరణ్, ప్రమోద్ గుప్తా కూర్చున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, టీడీపీ జిల్లా నాయకులు సంజీవగౌడ్, సీపీఎం జిల్లా కార్యదర్శి చింతల యాదయ్య, బీఆర్ఎస్ కౌన్సిలర్లు బండారు అంజనేయులు గౌడ్, నర్సింగ్‌రావు, విజయ్ గౌడ్, రాజా చారి, రఘు, మురళి గౌడ్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సభ్యులు కడప ఈశ్వర్, పట్టణ కుల సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి పూర్తి చేయకపోతే రాజీనామా

రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయకపోతే రిలే నిరాహార దీక్షకు మద్దతుగా తమ పదవులకు రాజీనామాలు చేస్తామని బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులు గౌడ్, బేతాళ నర్సింగ్‌రావులు ప్రకటించారు. ప్రజా ప్రతినిధులతో పాటు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పదవులుకు రాజీనామా చేయాలని సూచించారు. త్వరలో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే ఉద్యమ పంతాలను ప్రకటిస్తామని కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి తెలిపారు.

కాప్రా చెరువు పరిసరాలను శుభ్రం చేసిన విద్యార్థులు

చెరువు పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న శ్రీనిధి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల బృందం

కాప్రా, డిసెంబర్ 1: కాప్రా చెరువును పరిశుభ్రంగా ఉంచాలని, చెరువు పరిసరాల్లో చెత్తాచెదారాన్ని వేయరాదని కోరుతూ ఆదివారం పలు కళాశాలల విద్యార్థులు కాప్రాచెరువు, పరిసరాలను పరిశుభ్రం చేసే సామాజిక కార్యక్రమాన్ని చేపట్టి ఆదర్శంగా నిలిచారు. కాప్రా లేక్ రివైవల్ గ్రూప్ సహకారంతో ఘట్‌కేసర్ శ్రీనిధి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు, భవన్స్ శ్రీరామకృష్ణ విద్యానికేతన్ ఈకో క్లబ్ సభ్యులు, ఎన్‌సీసీ వలంటీర్స్ బృందం విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.చెత్తనుం చి, దుర్వాసన నుంచి కాప్రా చెరువును రక్షించాలనే సందేశాన్ని ఈ విద్యార్థులు సమాజానికి చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్‌జీ గ్రూపు ప్రతినిధులు మనోజ్ఞారెడ్డి, రొటొరాక్ట్ ఫౌల్కన్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థి వలంటీర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 1: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌మున్సిపల్ కార్మికుడు కట్ట మనోజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో ఆయన కుటుంబానికి చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ రూ.15 వేల నగదును ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ అధికారులు ఉన్నారు

హెచ్ఐవీని నిర్మూలిద్దాం, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఉప్పల్‌లో నిర్వహిస్తున్న ర్యాలీ

ఉప్పల్, డిసెంబర్ 1: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ / హెచ్ఐవీ వ్యాధిగ్రస్తుల పట్ల సంఘీభావాన్ని తెలపాలని, వ్యాధికి వ్యతిరేకంగా నిబద్ధతతో కూడిన పోరాటం అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ డా. కే.విజయ్ కుమార్ ర్యాలీని ప్రారంభిస్తూ అన్నారు. చికిత్స కన్న నివారణ మిన్న, స్వీయనియంత్రణ, నైతిక వర్తనం, మంచి జీవనశైలి, ఆరోగ్యకరమైన జీవితానికి కారణమని ఆయన పేర్కొన్నారు. అవగాహన ఉన్నా ఆచరణ లేకుంటే హెచ్ఐవీ సోకుతుందని, నివారణ బాధ్యత అందరిదీ అని అన్నారు. కరచాలనం ద్వారా హెచ్ఐవీ రాదనీ, హెచ్ఐవీ వ్యాధిని దూరం పెడదామని వైస్ ప్రిన్సిపాల్, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డా.వరప్రసాద్ అన్నారు. హెచ్ఐవీని నిర్మూలిద్దాం, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని నినాదాలు చేస్తూ ఈ సందర్భంగా విద్యార్థులు ఉప్పల్ కూరగాయల మార్కెట్, బస్‌స్టాండ్, ప్రధాన రహదారి ప్రాంతాల్లో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ విశ్వనాథ్‌కుమార్, అధ్యాపకులు డా.సత్యనారాయణ, డా.రాజశ్రీ, పి.విజయ్‌కుమార్, ఎన్.యమున, డా.వి. శ్రీనివాసరావు, చంద్రసాగర్, కే.అరుణ, ఫర్హీన్, దామోదర్, పుష్ప, షకీలా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కోసం సంఘటితం కావాలి

మేడ్చల్, డిసెంబరు 1: సంక్షేమం కోసం పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు సంఘటితం కావాలని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షుడు గరిక ఉపేందర్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వీఆర్వో పాత్ర కీలకం అన్నారు. పూర్వ వీఆర్వోలను కలుపుకొని రాష్ట్రంలో అతిపెద్ద అసోసి యేషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ సంఘానికి తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌గా నామకరణం చేస్తామన్నారు. తహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సింగారం రాములు మాట్లాడుతూ పంచాయతీల్లో అత్యంత కీలక సమాచారం చేరవేయడంలో వీఆర్వోలు కీలకంగా వ్యవహరిస్తారన్నారు. ప్రభుత్వానికి ముందస్తుగా సమాచారం లేని కారణంగానే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్, నాయకులు పూల్‌సింగ్ చౌహాన్, రాధ, వివిధ జిల్లాల్లోని పూర్వ వీఆర్వోలు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

వరాల అయ్యప్పస్వామికి లక్ష పుష్పార్చన

కీసర, డిసెంబర్1: కీసరలోని హరిహరిపుత్ర వరాల అయ్యప్ప స్వామి ఆలయ మొ దటి వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం అయ్యప్ప స్వామికి గర్భాలయంలో కేరళ తాంత్రిక అచార్యన్ బ్రహ్మశ్రీ కె. ప్రదీప్‌కుమార్ లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున అయ్యప్పలు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సమితి గురుస్వాములు, అయ్యప్పలు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform all the general public and to whomsoever concern that my client, Sri Mukkara Sudhakar Reddy.S/o Mukkara Sanjeeva Reddy, 8-7/215/133, Thirunmala Medows Colony, Boduppal, Uppal, Medchal-Malkajgiri, Telangana, 500 039 this Public notice as follows.

My client intends to purchases the below property, Villa No. 31 Project known as Sikhara Tranquil in Survey No. 24, 32, 33, 291 Part Situated at Cherlapally, Under GHMC, Kapra Circle, Kapra Mandal, Medchal- Malkajgiri District, vide document no 7877/2024 dated 14-06-2024 Registered at Sub Registrar Uppal from its owner Mr. Chittimilla Vinay Kumar (H U F) S/o Chittimilla Srinivas R/o H.No. 3-5-780/11/D, Himayathnagar, Hyderabad 500- 029, And paid a sum of Rupees towards advance. Any person or persons have any objection for above said transaction may approach to my office with all relevant